

తెలంగాణ ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 244 సోమవారం 5 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ ముందంజలో ఉంది



ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శ్వేత విప్లవంలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని బ్రహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన తొలి అత్యాధునిక ప్లాంట్‌కు (సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్ట్) భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్ రావు, కంపెనీ చైర్మన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్ పాసులు!





● పరిశీలిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ● మహిళల మాదిరిగానే వృద్ధులకూ ఈ సౌకర్యం కల్పించేందుకు కసరత్తు ● త్వరలోనే అమలు చేస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ● అర్హతలు, విధివిధానాలు ఖరారు పై దృష్టి ● ప్రస్తుతం రాష్ట్రంలో 48 లక్షల మంది వృద్ధులు ఉన్నట్లు అంచనా

ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీ పై రష్యా డ్రోన్ల దాడి

● సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాదాపు ధ్వంసం ● దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు ● దాదాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా



స్పెయిన్‌లో తీవ్రమైన గృహ సంక్షోభం పై భారీ నిరసనలు

స్పెయిన్‌లో గృహ సంక్షోభం తీవ్ర రూపం దాల్చింది. ఇళ్ల కొరత, విపరీతంగా పెరిగిన అద్దెలు, బలవంతపు ఖాళీలపై ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. రాజధాని మాడ్రిడ్‌తో పాటు దేశంలోని 50 నగరాల్లో శనివారం వదివేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. – మిగతా2లో



వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం



కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు ఆదివారం పంపిణీ చేశారు. – మిగతా2లో

కేబీఆర్ పార్క్ చుట్టూ మౌలిక సదుపాయాల ప్రణాళికలో మార్పు



హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటి (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక మార్పులు చేసింది. – మిగతా2లో

ఆయుధాలను అమ్మిన తర్వాత వాటాలిస్తానని హామీ

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 20 మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితుడు, మాజీ హవిల్దార్ మల్లేశ్‌ను పోలీసులు విచారించిన క్రమంలో మరో ఏడుగురు నిందితు ల పాత్ర ఉన్న ట్లు తేలింది. తాజాగా వారందరినీ అరెస్టు చేశారు. – మిగతా2లో



రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

● కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ ● రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్ ● రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న ● కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు



ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ ముందంజలో ఉంది

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి,ఎంపీ రఘునందన్ రావు, కంపెనీ చైర్మన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.

రూ. 400 కోట్లతో అమూల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు..

తెలంగాణ నడిబొడ్డున తూప్రాన్‌లో అమూల్ డెయిరీ ఏర్పాటుకు భూమి పూజ చేశామని కిషన్‌రెడ్డి తెలిపారు. రూ. 400 కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. వచ్చే 18 నెలల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. ఈ పరిశ్రమతో స్థానిక యువత, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. తెలంగాణలో ఇలాంటి పరిశ్రమలు రావడం సంతోషకరమైన విషయమని చెప్పారు. గ్రామాల్లో కో ఆపరేటివ్ సోసైటీలో రాజకీయాలు చేరిపోయి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. ఈ సహకార సంఘాలను పునర్నిర్మాణం చేసుకోవాలని సూచించారు. రైతులంతా కలిసి ఓ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి..

సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మెరుగుపరుస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. కేంద్రప్రభుత్వం కొత్తగా కో ఆపరేటివ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. గతంలో ఈ శాఖ లేదని.. దీని ప్రాధాన్యం గుర్తించి అమిత్ షాను మంత్రిగా చేసిందని ప్రస్తావించారు. పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అమిత్ షా అందరూ సీఎంలతో మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణలో 1525 కొత్త కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

తమ ప్రభుత్వం నుంచి పరిశ్రమలకు పూర్తి సహకారం ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తెలంగాణలో విజయ డైరీపై పాడి రైతులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. అమూల్ డైరీకి గొప్ప చరిత్ర ఉందని చెప్పుకొచ్చారు. ఎంపీ రఘునందన్ రావు ప్రతిపాదన పెట్టగానే తాము అమలు చేశామని వివరించారు. రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పాడి రైతులకు పాల మద్దతు ధర పెంచామని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బంది పడకుండా కొత్త ఆదాయ వనరులు వెతుక్కోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం

మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్న సాగర్ ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేస్తే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేయకపోవడంతో మల్లన్నసాగర్‌కు నీరందడం లేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందం టూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మల్లన్నసాగర్ పనుల్లో ఇంకా 5 శాతం వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కోర్టు కేసులను పరిష్కరించి మిగిలిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు భారీ పైపులైన్లు వేశారని చెప్పారు.

కల్యాణలక్ష్మి బకాయిలను చెల్లించాలి..

వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు కేసీఆర్ హయాంలో ఇళ్లు, మౌలిక వసతులు కల్పించామని ప్రస్తావించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, వెయ్యి రోజులు దాటినా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎన్నికల హామీ లేకపోయినా కేసీఆర్ ప్రారంభించారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 2.50 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రతి ఏడాది రూ. 2,600 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు.

కాంగ్రెస్ పాలనలో గజ్వేల్‌లో అభివృద్ధి మందగించింది..

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌లో రోడ్లు, డ్రైనేజీ, ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలల్లో అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో గజ్వేల్‌లో అభివృద్ధి మందగించిందని అన్నారు. గజ్వేల్‌లో కొత్త అభివృద్ధి పనుల కంటే 'ఇళ్లు, దుకాణాలు అద్దెకు' బోర్డులే కనిపిస్తున్నాయని తెలిపారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ మౌలిక సదుపాయాల ప్రణాళికలో మార్పు

పంజాగుట్ట-బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది. తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ-మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది. కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు. దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో-సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ తన ప్రణాళికను సవరించింది. ప్రస్తుతానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈవీసీ కమిటీ, జీహెచ్ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్‌లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్-సిటి స్వరూపం గణనీయంగా మారనుంది.

ఆయుధాలను అమ్మిన తర్వాత వాటాలిస్తానని హామీ

వారిలో కోల్‌కతాకు చెందిన ఇద్దరు పాత నేరస్థులు బీర్బల్‌షా, అవిదే అలియాస్ ఓబీతో పాటు.. ముగ్గురు ఆర్మీ అధికారులు శేషు, వినోద్, ప్రవీణ్, మల్లేశ్ స్నేహితులు మల్లికార్జున్, నిరంజన్ ఉన్నారు. వీరందరినీ శనివారం రిమాండ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో, సికింద్రాబాద్‌లోని సీపీ క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉప్పుతొల్ల మల్లేశ్ అలియాస్ రాజు 2010లో ఆర్మీలో చేరారు. మేఘాలయ, ఊటీ, షిల్లాంగ్, కోల్‌కతా బ్యారక్‌పూర్ కంటోన్మెంట్ సహా పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించాడు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగా పలుమార్లు ఉన్నతాధికారుల నుంచి క్రమశిక్షణ చ ర్యలు ఎదుర్కొన్నాడు. మల్లేశ్‌కు గతంలో నేర చరిత్ర ఉంది. 2005లో అచ్చంపేట, 2007లో ఆమ్రాబాద్ పరిధిలో చోరీ కేసులు నమోదయ్యాయి. స్థానికంగా రాజు అనే పేరుతో చెలామణి అయ్యేవాడు. మల్లేశ్ అనే పేరుతో 2010లో ఆర్మీలో చేరడంతో ఈ నేర చరిత్ర అప్పట్లో బయటపడలేదు. 2022లో కోల్‌కతా బ్యారక్‌పూర్‌లో పనిచేస్తున్న క్రమంలో కంటోన్మెంట్ బెటాలియన్ బయట చెరకు రసం విక్రయించే బీర్బ ల్ షాతో మల్లేశ్‌కు పరిచయం ఏర్పడింది. ఓ చిన్నస్థాయి రాజకీయ కార్యకర్త అయిన అవిదే అలియాస్ ఓబిని మల్లేశ్‌కు బీర్బల్‌షా పరిచయం చేశాడు. ఈ పరిచయాలతో రూ.10 వేలు చెల్లించి ఒక కంట్రీమేడ్ తుపాకీని మల్లేశ్ కొన్నాడు. దాంతో అమాయకులను బెదిరించి దారి దోపిడీ చేద్దామని చూశాడుగానీ సాధ్యం కాలేదు. ఆ తుపాకీని అచ్చంపేట సాయినగర్ కాలనీలోని తన తండ్రి ఇంట్లో దాచిపెట్టాడు. 2025 జూన్‌లో హైదరాబాద్ బొల్లారం 20 మద్రాస్ ఆర్మీ రెజిమెంట్‌కు బదిలీపై వచ్చాడు.

తెలంగాణలో సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్ పాసులు!

తెలంగాణలోని సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వయోవృద్ధులకు కూడా వర్తింపజేసే ప్రతిపాదనను సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలతో పాటు పురుషులతో సహా వయోవృద్ధులందరికీ ప్రయోజనం చేకూర్చేలా ఈ పథకాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తే వృద్ధులు ఆసుపత్రులు, పుణ్యక్షేత్రాలు, బంధువుల ఇళ్లకు సులువుగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది. అయితే, ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, వయో పరిమితి, ఆదాయ పరిమితులు వంటి అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రభుత్వం త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో చర్చించి మార్గదర్శకాలను ఖరారు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వృద్ధుల జనాభా గణనీయంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 32.69 లక్షలుగా ఉన్న వీరి సంఖ్య, ఇప్పుడు సుమారు 48 లక్షలకు (12.5 శాతం) చేరినట్లు అంచనా. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వృద్ధుల సంక్షేమానికి చేయూత పెన్షన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తోంది. అయితే, మహాలక్ష్మి పథకంతో ఇప్పటికే టీజీఎస్ఆర్టీసీపై ఆర్థిక భారం పడుతున్న నేపథ్యంలో, సీనియర్ సిటిజన్ల ఉచిత ప్రయాణంతో పడే అదనపు భారం, దానిని భర్తీ చేసే మార్గాలపై ప్రభుత్వం సమీక్ష జరుపుతోంది. అన్ని అంశాలను పరిశీలించి, విధివిధానాలు ఖరారు చేసిన తర్వాతే ఈ పథకం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

స్పెయిన్‌లో తీవ్రమైన గృహ సంక్షోభంపై భారీ నిరసనలు

స్పెయిన్‌లో గృహ సంక్షోభం తీవ్ర రూపం దాల్చింది. ఇళ్ల కొరత, విపరీతంగా పెరిగిన అద్దెలు, బలవంతపు ఖాళీలపై ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. రాజధాని మాడ్రిడ్‌తో పాటు దేశంలోని 50 నగరాల్లో శనివారం పదివేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రభుత్వం ప్రతిపాదించిన అత్యవసర గృహనిర్మాణ చర్యలను పార్లమెంట్ తిరస్కరించిన మరుసటి రోజే ఈ ఆందోళనలు జరగడం గమనార్హం. మాడ్రిడ్‌లో జరిగిన ప్రదర్శనలో సుమారు 70,000 మంది పాల్గొన్నారని అధికారులు అంచనా వేయగా, ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. అద్దెలు తగ్గించాలని, ఇళ్లు ఖాళీ చేయించకుండా బలమైన చట్టపరమైన రక్షణ కల్పించాలని, ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌లు నివాస గృహాలను కొనుగోలు చేయడంపై ఆంక్షలు విధించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. కొందరు దేశవ్యాప్త సమ్మెకు కూడా పిలుపునిచ్చారు. గత నెలలో జరిగిన ఒక సంఘటన ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోసింది. దశాబ్దాలుగా ఒకే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న 87 ఏళ్ల మారికార్మెన్ అబాస్కల్‌ను ఇంటి నుంచి బలవంతంగా ఖాళీ చేయించారు. ఆ భవనాన్ని కొనుగోలు చేసిన ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అద్దెను భారీగా పెంచడంతో ఆమె చెల్లించలేకపోయారు. ఈ ఉదంతం దేశవ్యాప్తంగా ప్రజల ఆగ్రహానికి ప్రతీకగా నిలిచింది. ప్రస్తుతం స్పెయిన్‌లో దాదాపు 7 లక్షల ఇళ్ల కొరత ఉన్నట్లు అంచనా. 2025లో సగటున అద్దెలు 8.5% పెరగ్గా, మాడ్రిడ్, బార్సిలోనా వంటి నగరాల్లో ఈ పెరుగుదల ఇంకా ఎక్కువగా ఉంది. దీంతోపాటు ఇళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటాయి. ఈ నేపథ్యంలో ప్రధాని పెడ్రో సాంచెజ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రెండు కీలక డిక్రీలను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. బలహీన వర్గాల వారిని 2030 వరకు ఇళ్ల నుంచి ఖాళీ చేయించకుండా నిలిపివేయడం, కొన్ని అద్దె ఒప్పందాలను పొడిగించడం వంటి చర్యలు ఇందులో ఉన్నాయి. అయితే,ప్రతిపక్షాలైన పాపులర్ పార్టీ, వోక్స్, జంట్స్ పార్టీలు వ్యతిరేకించడంతో ఈ ప్రతిపాదనలు వీగిపోయాయి. ఈ రాజకీయ పరిణామాలతో స్పెయిన్‌లో ముందస్తు ఎన్నికలు రావొచ్చనే ఊహాగానాలు బలపడ్డాయి.

ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీ పై రష్యా డ్రోన్ల దాడి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్‌లోని భారతీయ ఫార్మా కంపెనీపై భీకర దాడి జరిగింది. రష్యా ప్రయోగించిన డ్రోన్లు సుమీ నగరంలోని 'కుసుమ్ గ్రూప్'కు చెందిన ఫార్మా ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో ప్లాంట్‌లోని ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైంది. డ్రోన్లు దాడి చేసిన ప్రాంతం నుంచి భారీగా పొగ కమ్ముకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ దాడి వల్ల సుమారు రూ.400 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విశేషమేమిటంటే.. రెండేళ్లకు పైగా యుద్ధం జరుగుతు న్నప్పటికీ, ఈ ప్లాంట్ నిరంతరాయంగా ఉత్పత్తిని కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడితో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. భారతీయుడైన రాజీవ్ గుప్తా నేతృత్వంలో కుసుమ్ గ్రూప్ నడుస్తోంది. ఈ సంస్థ 1994లో భారతీయ ఔషధాలను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమై, ఆ తర్వాత సొంత బ్రాండ్లను మార్కెటింగ్ చేసింది. 2009లో సుమీ నగరంలో తయారీ ప్లాంట్‌ను స్థాపించింది. ఈ గ్రూప్ ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ వంటి 9కి పైగా దేశాలకు 50 రకాల జనరిక్ ఔషధాలను విక్రయిస్తోంది. గత కొంతకాలంగా రష్యా.. చవకైన, వేగవంతమైన షాహెద్ డ్రోన్లతో ఉక్రెయిన్‌పై నిరంతరం దాడులు చేస్తోంది. ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వాయు రక్షణ వ్యవస్థలకు సవాలుగా మారింది. ఇదే సమయంలో, ఉక్రెయిన్ కూడా దేశీయంగా తయారుచేసిన 'ఎఫ్‌పీ-7' బాలిస్టిక్ క్షిపణిని ఈ వారంలో తొలిసారిగా ప్రయోగించినట్లు ప్రకటించింది. దీని పరిధి సుమారు 250 కిలోమీటర్లు కావడం గమనార్హం.

సంపాదకీయం

ఇక్కడా... అక్కడా ఒకటి మిస్!



రాజకీయ ప్రత్యర్థులను ఆత్మరక్షణలోకి నెట్టడంలో తెలంగాణ సీఎం చూపిస్తున్న తెగువను ఏపీ సీఎం చంద్రబాబు ఒంటబట్టించుకోవాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు భావిస్తూ ఉండగా.. నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లడంలో చంద్రబాబును చూసి తమ సీఎం రేవంత్ నేర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కోరుకుం టున్నా రు.రేవంత్‌లో అంతులేని తెగువ ఉంది. రాజకీయ రణ క్షేత్రంలో ప్రత్యర్థులను మాటలతో చీల్చి చెండాడడంలో మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన ఏ మాత్రం తీసిపోరు. అధికారంలో ఉండి కూడా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడవేయగల నేర్పరితనం రేవంత్ సొంతం. అయితే పార్టీలో అందరినీ కలుపుకొని వెళ్లడంలో మాత్రం ఆయనకు మైనస్ మార్కులే వేయాల్సి ఉంటుంది. ఇబ్బందికర పరిస్థితి ఎదురైనప్పుడల్లా రేవంత్ అఫెన్స్ మార్గాన్ని ఎంచుకుంటారు. రాజకీయాల్లోనే కాదు ఏ అంశంలోనైనా డిఫెన్స్‌లో ఉండటం కన్నా అఫెన్స్‌లో ఉండటమే వాంఛనీయం.తెలంగాణ వనరులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని ప్రజలను నమ్మించే ప్రయత్నం ద్వారా తమ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల నుంచి ఆయన ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో అత్యధికులు రేవంత్ వ్యవహార శైలి పట్ల సంతోషంగా లేని మాట వాస్తవం. ఒకరిద్దరు మినహా మిగతా మంత్రులలో ఏదో తెలియని అసంతృప్తి! ఎమ్మెల్యేలలో కూడా ఇదే పరిస్థితి. రాజకీయ ప్రత్యర్థులను అలవోకగా ఆత్మరక్షణలో పడవేయగలుగుతున్న రేవంత్ ఆయా సందర్భాలలో లౌక్యం కొరవడటం, అందరినీ కలుపుకొని వెళ్లలేక పోవడం వల్ల సొంత పార్టీ వ్యవహారాల్లో ఆత్మరక్షణలో పడుతున్నారు.రాజకీయ గురువు చంద్రబాబుతో పోల్చితే రేవంత్‌లో తెగువ, తెంపరితనం ఎక్కువ. అయితే సహనం విషయంలో మాత్రం రేవంత్ చంద్రబాబుకు సరిరారు. భూదేవికి ఉన్నంత ఓర్పు చంద్రబాబుకు ఉంటుంది. రాజకీయంగా తనను తీవ్రంగా దూషించే వాళ్లను కూడా కలుపుకొని వెళ్లగల నేర్పు, ఓర్పు ఆయన సొంతం.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన రాజకీయాలు మాత్రమే చేస్తారు. రాజకీయమే శ్వాసగా జీవిస్తారు. సంక్షోభాలు ఎదురైనప్పుడు చురుగ్గా వ్యవహరిస్తారు. అధికారంలోకి వచ్చాక ఆయన రాజకీయాలకు ప్రాధాన్యం తగ్గించి ప్రభుత్వ వ్యవహారాల సమీక్షలకే తన సమయమంతా కేటాయిస్తారు. చంద్రబాబులోని ప్రధాన లోపం ఇదే!పొరుగింటి పుల్లకూర రుచి' అని అంటారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పనితీరు, వారి వ్యవహార శైలిపై ప్రధాన రాజకీయ పార్టీల అభిమానులు, కార్యకర్తలు వ్యక్తంచేస్తున్న అభిప్రా యాలు వింటున్నప్పుడు ఈ సామెత గుర్తుకువస్తోంది. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మెచ్చుకుంటూ ఉండగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కోరుకుంటున్నారు. ఆయా పార్టీల నాయకులు, అభిమానులు తమ అధినేతల విషయంలో ఎందుకు పెదవి విరుస్తున్నారు? అని ప్రశ్నించుకుంటే ఇరువురు ముఖ్యమంత్రులూ తమ శ్రేణుల అభిమతానికి అనుగుణంగా వ్యవహరించడం లేదని భావించవలసి ఉంటుంది. రాజకీయ ప్రత్యర్థులను ఆత్మరక్షణలోకి నెట్టడంలో తెలంగాణ ముఖ్యమంత్రి చూపిస్తున్న తెగువను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒంటబట్టించుకోవాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు భావిస్తూ ఉండగా.. నాయకులు, కార్యక ర్తలను కలుపుకొనివెళ్లడంలో చంద్రబాబును చూసి తమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కోరుకుం టున్నారు. నిజానికి ఇరువురు ముఖ్యమంత్రులలో ఎవరి బలాలు, ఎవరి బలహీనతలు వారికి ఉన్నాయి. ముందుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విషయానికి వద్దాం. రేవంత్‌రెడ్డిలో అంతులేని తెగువ ఉంది. రాజకీయ రణ క్షేత్రంలో ప్రత్యర్థులను మాటలతో చీల్చి చెండాడడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన ఏ మాత్రం తీసిపోరు. అధికారంలో ఉండి కూడా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడవేయగల నేర్పరితనం రేవంత్‌రెడ్డి సొంతం. అయితే పార్టీలో అందరినీ కలుపుకొని వెళ్లడంలో మాత్రం ఆయనకు మైనస్ మార్కులే వేయాల్సి ఉంటుంది. తెలంగాణలో 22--ఎ పేరిట ప్రైవేటు భూములు, ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారన్న విమ ర్శలు జోరందుకున్న తరుణంలో కేసీఆర్ కుటుంబీకుల భూముల వివరాలు వెల్లడించి ప్రత్యర్థులకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి కల్పించారు. శాసనసభలో ఆయన ప్రతిపక్షాన్ని ఒంటిచేత్తో ఆత్మరక్షణలోకి నెట్టారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు ఫిదా అయిపోయారు. ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితి ఎదురైనప్పుడల్లా రేవంత్ రెడ్డి అఫెన్స్ మార్గాన్ని ఎంచుకుంటారు. రాజకీయాల్లోనే కాదు ఏ అంశం లోనైనా డిఫెన్స్‌లో ఉండటం కన్నా అఫెన్స్‌లో ఉండటమే వాంఛనీయం. ఈ ఫార్ములాను రేవంత్‌రెడ్డి తు.చ. తప్పకుండా అనుసరిస్తున్నారు.అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడచిన సందర్భంలో అధికార పార్టీపై సహజంగానే ఆరోపణలు కమ్ముకుంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలకు కొదవలేదు. అయితే సదరు ఆరోపణల కంటే కేసీఆర్ కుటుంబంపై రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలకే అధిక ప్రాచుర్యం లభిస్తోంది. తెలంగాణ వనరులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని ప్రజలను నమ్మించే ప్రయత్నం ద్వారా తమ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల నుంచి ఆయన ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీ దగ్గర కేటీఆర్‌కు స్టార్ హోటళ్లు ఉన్నాయని ముఖ్యమంత్రి తాజాగా ఆరోపించారు. 'అవును--2006లో నేను ప్రారంభించిన హోటల్ ఇప్పుడు మూడు హోటళ్లుగా విస్తరించింది' అని కేటీఆర్ చెప్పుకోవలసి వచ్చింది. అంతకుముందు భూముల విషయంలో కూడా ఇదే జరిగింది.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గిరిజన కుటుంబాలకు అటవీ శాఖ సహకరించాలి





-డివిఎంసి సభ్యులు భానోత్ నరేష్ నాయక్
భూక్యా రమేష్ నాయక్

గంభీరావుపేట తెహెల్కా న్యూస్ అక్టోబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని జగదాంబ తండాలో గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులను డివిఎంసి సభ్యులు బానోత్ నరేష్ నాయక్ భుక్య రమేష్ నాయక్ లు కలిసి వారి సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా లబ్ధిదా రులతో వారు మాట్లాడి ఇళ్ల నిర్మాణంలో ఎదుర వుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనం తరం వారు మాట్లాడుతూ అజ్మీరా రాజి భీక్య నాయక్ అజ్మీరా లావణ్య రమేష్(లేట్) వీరు సుమారు 18 సంవత్సరాల నుండి అక్కడే గుడిసె కట్టుకొని నివసిస్తున్నారు. ఇప్పుడు అక్కడ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకుందామంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారు 2018లో వారి బిడ్డ వివాహం కూడా అక్కడే జరిగింది వారు ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారు అనేక గిరిజన కుటుంబాలు అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసిస్తున్న నేపథ్యంలో, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, భూమి సంబంధిత సమస్యలు ఇతర అంశాలపై అటవీ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి గిరిజన కుటుంబాలకు సహకరించాలని డీవీఎంసీ (జిల్లా విజిలెన్స్ మోనిట రింగ్ కమిటీ) సభ్యుడు బానోత్ నరేష్ నాయక్ కోరారు ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి భద్రత ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా తన వంతు కృషి చేస్తానని డీవీఎంసీ సభ్యులు బనోత్ నరేష్ నాయక్, భూక్యా రమేష్ నాయక్ తెలిపారు ఈకార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్, గిరిజన నాయకులు భాస్కర్ నాయక్, ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

అన్నార్తులు లేని దేశం కావాలి

-లెక్చరర్ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,అక్టోబర్ 4,(తెహెల్కా న్యూస్)



అసంఖ్యాక ప్రాణికోటికి ఆహారం 'అన్నం.' జఠరాగ్ని మండిపోతున్నప్పుడు ఆకలి వేస్తుంది. ఆకలిని చల్లా ర్చడానికి అన్నం కావాలి. భోజనపదా ర్థాలన్నీ అన్నా లే. అన్నాన్ని తింటేనే ఆకలి చల్లారుతుంది. ఆత్మారా ముడుసంతోషిస్తాడు. అందుకే ఆకలి వేసినప్పుడు వంద పనులున్నా సరే, వాటిని పక్కన పెట్టి ముందు భోజనం చేయాలని 'శతం విహాయ భోక్తవ్యమ్' అనే ప్రాచీనసూక్తి చెబుతోంది. అన్నంలో నుంచి సకల ప్రాణులూ పుట్టాయని, అన్నం తినడం వల్లనే బతికి బట్టకడుతున్నాయని, చివరికి అన్నంలో నేలయమవు తున్నాయనిఉపనిషత్తులుఘోషిస్తున్నాయి. అన్నాన్ని నిందించ కూడదని, తూలనాడకూ డదని వేదం చెబుతోంది. అన్నాన్ని పుష్కలం చేసేందుకు కృషి చేయాలని, అలా చేయడాన్ని నియమంగా పెట్టుకో వాలని చెప్పింది. అన్నాన్ని వ్యర్థంగా పారవేయ రాదని, అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్నాన్ని రక్షిం చాలని సూచించిం ది.అన్నాన్ని సృష్టించడానికి యజ్ఞం చేయాలని, యజ్ఞం వల్ల వర్షా లు కురుస్తా యని, వర్షజలా లతో పంటలు పండుతాయని, పంటల వల్ల అన్నం లభిస్తుం దని, అన్నం నుంచే సకల ప్రా ణులూ ఉద్భవిస్తాయనీ భగ వద్గీత పలికింది. దేవతలకు అమృతమే ఆహారం. అందుకే వారికి 'అమృతాం ధసులు' అని పేరు. వారు మాన వుల్లా గా అన్నం తినరు. కనుక వా రికి అన్నంతో పని లేదు. కానీ మానవులు అన్నగత ప్రాణు లు. అంటే అన్నం లేనిదే బత కలేరు. అందుకే మానవు లకు అన్నంతో నిత్య సంబంధం ఉంటుంది. పూర్వ కాలంలో తీర్థ క్షేత్రా లను సందర్శించేయాత్రికుల కోసం అన్నసత్రా లుండేవి. రాజులు, ధనవంతులూ ఈ అన్నసత్రాలను కట్టించిఉచితం గా అన్నం పెట్టే వారు. అన్ని దా నాలలో అన్నదానం గొప్పదని పెద్ద ల మాట. నేడూ అలాంటి అన్నదాన సత్రాలు పుణ్య క్షేత్రా లలో ఉన్నాయి. అన్నార్తుని ఆకలి తీర్చడం కం టే మించిన ధర్మం ఏదీ లేదని ధర్మశాస్త్రాలు చెబుతు న్నాయి. అన్నాన్ని బ్రహ్మదేవుడు సృష్టించిన పూజ్యప దార్థంగా భావించడం వల్లనే భోజనం చేసే సమ యం లో అన్నదేవతలను స్తుతించే అన్నసూక్తాలు వేదంలో కనబ డతాయి. నేటికీ భోజన సమ య ంలో అన్నాన్ని స్వీకరించే సమయంలో భోజన పదా ర్థా లకు ఒక్కసారి నమస్కరించి భుజించేవాళ్లెందరో ఉన్నారు. అన్నపూర్ణాదేవిని స్తుతిస్తూ భో జనం చేసేవాళ్లు కనిపిస్తారు. ఇదొక పవిత్ర సంస్కృతి. భోజ న పదార్థాలు పవిత్రంగా, స్వ చ్ఛంగా ఉండాల ని ఆయుర్వే దం చెబుతోంది. కర్షకులు ఎం తో కష్ట పడి పండించిన పంటల వల్ల లభించే భోజనం ఎం తో విలువైంది. 'ఈ ప్రపంచంలోని భోజ్య సంపద అంతా పరమేశ్వ రుడుప్రసాదించిన అమూల్యవరం. దాన్ని కడుపునిండేంత వరకే భుజించాలి. మిగిలిన దానిని ఇతరులఆకలితీర్చడాని కి వదిలివేయాలి' అనిఈశావా స్యోపనిషత్తు ప్రబోధించింది. 'నా దేశంలో ఒక్కపూట అయినా భోజనానికినోచుకోని అన్నా ర్తులుండగా, నేను రెండు పూ టలు భోజనం చేయడం నేరం అవుతుంది కనుక నేను ఒక పూట భోజనం మానేసి, అన్నార్తుల కడుపు నింపుతాను' అనే మహానీయులు ప్రభవించిన పుణ్యభూమి ఇది! వారి స్పూ ర్తిని తోటి మానవులు పుణికి పుచ్చుకోవాలి. అన్నార్తుల కడుపు నింపాలి. ఇదే కదా మానవత్వం! అన్నమో రామ చంద్ర!' అనే దుస్థితిని దూరం చేయడానికి ప్రతి మనిషీపూను కోవాలి. ఈ ప్రపంచంలోని సంపద కేవలంకొందరి సొత్తుకాదు. అందరూసమిష్టి గాఅనుభవించ వలసిం దనే ఇంగితజ్ఞానం అందరిలో ఉదయించాలి. అన్నా ర్తులులేనిభూమండలాన్ని సృష్టించాలి. అప్పుడే మని షిజన్మసార్థకమవుతుంది.

ట్రస్మా మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

రాయికల్ మండల అక్టోబర్ 04(తెహెల్కా న్యూస్):

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసి యేషన్ (ట్రస్మా) రాయికల్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డిని రాయికల్ ప్రెస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ మాట్లా డుతూ.. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యాభివృద్ధికి ట్రస్మా ప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా చూడాలని, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్య క్షుడు సింగని శ్యాంసుందర్, సహ కార్యదర్శి తిరుమల శంకర్, కార్య వర్గ సభ్యులు తీగుళ్ల గోపి, ఓరు గంటి భీమరాజు,కళ్లెం శ్రీనివాస్,



ప్రెస్ జేఏసీ సభ్యులు అనుపురం లింబాద్రి, వాసం లింబాద్రి, ఎనుగంటి రాజు, వట్టిమల్ల గంగా ధర్, మహమ్మద్ షాకీర్, గట్టుపెల్లి నరేష్,మొగిలిపాక మహేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

(డబ్ల్యూ పిఎస్‌డ జి ఏ) ఆధ్వర్యంలో చెస్ డిపార్ట్మెంటల్ పోటీలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం తెహెల్కా న్యూస్ అక్టోబర్ 4

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా లో డబల్యూపిఎస్ – జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పిఎస్‌డ జిఏ) ఆధ్వర్యంలో (ఆదివారం)న చెస్ డెపార్ట్మెంటల్ పోటీలు సిఈఆర్ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం నందు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిలుగా డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎఐటియూసి ప్రతినిధి ఎం. మధుకృష్ణ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ప్రారంభించినారు. డివైపిఎం జి.హరీష్ మాట్లా డుతూ, చెస్ గేమ్ అన్ని గేమ్స్ ల శారీరక శ్రమతో కూడింది కా దని ఇది మైండ్ గేమ్ అని దీనికి ఎదుటివారి ఆలోచనను, వారి గేమ్ ప్లాన్ ను ముందు గానే అంచనా వేస్తూ దానికి తగినట్లుగా పై ఎత్తు గేమ్ ప్లాన్ వేస్తూ ఆడిన వారే ఈ గేమ్ లో విజేత గా





నిలుస్తారని అన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. యూనియన్ ప్రతినిధు లు చెస్ గేమ్ ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు అభిన ందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డివైపి ఎం జి.హరీష్ తో పాటు ఎఐటియూసి ప్రతినిధి ఎం. మధు కృష్ణ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం డి.రజాక్, స్పోర్ట్స్ జనరల్ కాప్టెన్ రాజ శేఖర్ చెస్ గేమ్ లో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆటోవాలా జిందాబాద్ మరి ప్రయాణీకుల సౌకర్యాల సంగతేంది ?

తెహెల్కా న్యూస్ హైదరాబాద్ యం.విజయకుమార్







సర్కార్ ఆటోవాలా లకు రెట్లు పెంచింది,వారికి ఒక నిధిని కూడా ఇచ్చే ఆలోచన చేస్తుంది,సరే ప్రయాణికుల సౌకర్యాల మాటే మర్చింది ,రోడ్ మీద నడిచే అన్ని ఆటోలు సరైన ఫిట్ నెస్ కలిగి ఉన్నాయా, రవాణాశాఖ విధి విధానాలకు లోబడి అన్ని పత్రాలు ఉన్నాయా,పరిమితికి లోబడి ప్రయాణికులకు కూర్చో బెడుతున్నారా (షేరింగ్ ఆటోల్లో),డిజిటల్ మీటర్లు ఉన్నాయా,ఉంటే అవి సరిగ్గా ఉండి ప్రయాణం కు ప్రారంభంలో వేస్తున్నారా,డ్రైవర్ ఇ రుపక్కల ఇద్దరేసి ప్రయాణికులను కూర్చోబెట్టి ఆక్సిడెంట్లకు కారణ మౌతున్నారు ,అన్ని నడిచే ఆటోలకు జి పి ఎస్ ఉందా,పోలీస్ కమాండ్ కంట్రోలు కు అనుసం ధానించ బడినవా,ప్రయాణీకుల సురక్షిత ప్రయాణం కోసం ఆటోవాలా లకు పోలీస్,రవాణాశాఖ చేసిన సూచనలు, సలహాలు, పాటించాల్సిన నిబంధనల గురించి దిశా నిర్దేశం చేశారా,ఇవన్నీ చేయకుండానే వారి ఓటుబ్యాంకు రాజకీయం కోసం ఆటో డ్రైవర్లను మచ్చిక చేసుకోవడం కోసం ప్రయాణ ధరలను పెంచి, వారి సంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేయ డం సబబే ఐనా,ప్రయాణీకుల సౌకర్యాల, సంక్షే మం, సురక్షిత ప్రయాణం కోసం ఆలోచన చేయక పోవడం దారుణం,అసమంజసం కూడాను. ప్రయాణీ కులకు ఇబ్బంది కలిగే విధంగా ఆటోవాలాలక్ ప్రయాణ దూరాన్ని బట్టి ధరలు పెంచడం సమం జసం కాదు. అన్ని విధాలుగా ఆటోలను, వాటి డ్రైవర్లు లను ప్రభుత్వ ట్రాఫిక్,రవాణాశాఖ, పోలీస్ నిబంధ నలకు అనుగుణంగా ఉండేలా,నడిచేలా చేయాల్సి ఉంది, అప్పుడే సర్కార్ ఆశించిన స్థాయిలో ప్రయా ణీకుల సురక్షిత ప్రయాణం సాధ్యం ఔతుంది, అంతే గానీ వారు అడిగారు ,మేము పెంచాం అంటే ప్రయా ణికుల కు అసౌకర్యం,వారి జేబులకు చిల్లులు తప్ప ఒరిగేదేమీ ఉండదు.సదర్ విషయమై సర్కార్ పునరా లోచించాలి అని ఆటో ప్రయాణికులు కోరుతున్నారు.

ఆట్యా-పాట్యా జిల్లా అధ్యక్షుడి గా దరిపల్లి ప్రవీణ్ కుమార్





తెహెల్కా న్యూస్ వలిగొండ4-10-2026

యాదాద్రి భువనగిరి జిల్లాఆట్యా పాట్యా క్రీడా అసోసియేషన్ అడ్హాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. భువనగిరి పట్టణంలోని వాత్స ల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగ ణంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు జిల్లా ఆట్యా-పాట్యా క్రీడా ప్రతినిధుల సమా వేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆట్యా-పాట్యా అసోసియే షన్ సెక్రటరీ ముకేశ్ సూచనల మేరకు జరిగిన ఈ సమావేశంలో జిల్లా అడ్హాక్ కమిటీని ప్రతినిధు ల ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నుకు న్నారు. అధ్యక్షులు: దరిపల్లి ప్రవీణ్ కు మార్,ఉపాధ్యక్షులు సూరారం వెంకన్న, సెక్రటరీ దుబ్బల మల్లా రెడ్డి,జాయింట్ సెక్రటరీఇంజమూ రి అశోక్,ట్రెజరర్ జిట్టా మధు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కల్లూరి ప్రవీణ్ కుమార్, దారావత్ నవీన్, దారావత్ ప్రవీణ్. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆట్యా-పాట్యా క్రీడను విస్తృతంగా అభివృద్ధి చేసేందు కు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభా వంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడం, పాఠశాలలు, కళాశాలల్లో ఆట్యా- పాట్యా క్రీడపై అవగాహన పెంచ డం,జిల్లా స్థాయి పోటీలను నిర్వ హించడం వంటి కార్యక్ర మాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. జిల్లాలో ఆట్యా-పాట్యా క్రీడకు బలమైన పునాది ఏర్పాటు చేసి, ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణిం చేలా అవసరమైన సహకారం అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

జాతి మరువలేని మహానేత రత్నాకర్ రావు

-ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం...

-ప్రజల కోసం అనునిత్యం తపించే గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 4

తెలుగుజాతి జాతి మరువలేని మహానేత రత్నాకర్ రావు అని ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం చేశారని ప్రజల కోసం అనునిత్యం తపించే గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు అని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99 వ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల జువ్వాడి రత్నాకర్ రావు కాశ్య విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ రత్నాక రరావు నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని పూర్వబుగ్గారం నియోజకవర్గ అభివృద్ధిలో జువ్వాడి రత్నాకర్ రావు పాత్ర మరువలేనిదని ఎన్ని తరాలు మారినా వారి సేవలు చిరస్మరణీయమన్నారు తన రాజకీయ ప్రస్తానాన్ని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రారంభించి పంచాయతీ సమితి ప్రెసిడెంట్గా సేవలందిస్తూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు ఆ తర్వాత మెట్పల్లి శాసనసభ నియోజ కవర్గం నుంచి 1989 99 2004 ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకున్నారు 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జువ్వాడి రత్నాకరావు రాష్ట్రవ్యా ప్తంగా అనేక ప్రముఖ పుణ్యక్షేత్రాల సమగ్ర అభివృద్ధికి పూజారుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి విశేష కృషి చేశారన్నారు ఆయన దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ధూప దీప నైవేద్య పథకాన్ని ప్రవేశపెట్టి అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు కోరుట్ల పట్టణంలో గతంలో ఎవ్వరూ చేయని అభివృద్ధి ఆయన చేశారని క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు జువ్వాడి రత్నాకర్ రావు అన్నారు కోరుట్ల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం జువ్వాడి రత్నాకర్ రావు కృషి వల్లనే జరిగిందని పట్టణ ఆటో శివారు నా వెటర్నరీ కాలేజ్ ఇటు చివరన పాలిటెక్నిక్ కళాశాల ను ఏర్పాటు చేసి కోరుట్ల పట్టణ రూపురే ఖలను మార్చిన ఘనత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావుకి దక్కుతోందన్నారు కోరుట్ల నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రి రత్నాకర్ రావు చొరవతో పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని గత ప్రభుత్వం కేవలం 80 ఇండ్లను మాత్రమే అది కూడా వారికి అనుకూలంగా ఉన్న కార్యకర్తలకే కేటాయించింది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు కోరుట్ల నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు పత్రాలను ఇప్పటివరకు అందజే యడం జరిగిందని



అలాగే అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కల సహకారం చేసే విధంగా ఇందిరమ్మ ప్రోసిడింగ్ పత్రాలు అందజేస్తామని తెలిపారు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అనంతరం ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి బ్రదర్స్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి ప్రారంభి ంచారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు వలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

శ్రీనివాసును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఉదయభాను

కోదాడ ,అక్టోబర్ 4(తెహెల్కా న్యూస్)



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కందికొండ శ్రీనివాస్ ను కోదాడలోని వారి స్వగృహం నకు వచ్చి పరామర్శించిన కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షుడు జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు పసుపులేటి రామారావు, భార్గవ్ ఏనే, మొలు గూరి సైదులు,రౌతు కళ్యాణ్,కోలపాటి వెంకటే శ్వరరావు, పొన్నం ఏసు తదితరులు కుల పెద్దలు పాల్గొన్నారు.

చీపురుపట్టిన నేతలు కూకట్‌పల్లిలో స్వచ్ఛత సమరభేరి!



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 4

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కూకట్‌పల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన.. స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు, సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కూకట్‌పల్లి డివిజన్‌లోని కూకట్‌పల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు పి. దురా ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, వినయ్ కుమార్, కృష్ణప్రియ, శేఖర్ రావు, ఆర్.కే. చారి, రాఘవేంద్ర, ఫణేంద్ర, సంతోష్ కుమార్, టి. సాయి తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన కూకట్‌పల్లి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా డాక్టర్ కిరణ్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ తెహెల్కా న్యూస్ అక్టోబర్ 4:

బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ జనరల్ సెక్రటరీ పి. శ్రీనివాస్ రావు, ఓబీసీ మోర్చా నాయకులు సి. శ్రావణ్, బి. తేజస్విని తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తానని కిరణ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ గా పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.

పల్లపు గోవర్ధన్ ఆత్మీయ సమ్మేళనానికి భారీ స్పందన



హైదరాబాద్, తెహెల్కా న్యూస్ అక్టోబర్ 4:

బంజారా ఫంక్షన్ హాల్‌లో పల్లపు గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, అగ్రవర్ణ పేదలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సామాజిక ఐక్యత, పరస్పర సహకారంతో అన్ని వర్గాలు ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. గోవర్ధన్ హాజరైన వారితో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం అన్ని వర్గాల ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.అనంతరం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

చైతన్యపురిలో కల్కి డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభం



అక్టోబర్ 4, హైదరాబాద్ , చైతన్యపురి తెహెల్కా న్యూస్ :

వంశీకృష్ణ, ఉదయ్ భాస్కర్, లక్ష్మణ్ గుప్తా ఆధ్వర్యంలో కల్కి డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అండ్ బ్రాండ్ నూతన సంస్థ ప్రారంభమైంది. ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన ఫ్లెక్స్ ప్రింటింగ్, బ్యానర్లు, పోస్టర్లు, బ్రాండింగ్ సేవలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. నాణ్యత, సమయపాలనకే ప్రాధాన్యత ఇస్తామన్నారు.

హయత్‌నగర్ లేబర్ అడ్డా సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

ఎల్బీనగర్, సెప్టెంబర్ 04, తెహెల్కా న్యూస్ మురళీమోహన్ గౌడ్.

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లేబర్ అడ్డా వద్ద ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు స్థానిక కాలనీవాసులు, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చుట్టు పక్కల కాలనీవాసులు మాట్లాడుతూ.. లేబర్ అడ్డా కారణంగా ప్రతిరోజూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లపైనే మూత్రవిసర్జన చేయడం, పేకాట ఆడటం, రోడ్డు పక్కనే నిద్రించడం వంటి కారణాలతో ముఖ్యంగా మహిళలు, స్థానిక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ లేబర్ అడ్డాను మరో ప్రాంతానికి తరలించాలని ఎమ్మెల్యేను కోరారు.దీనిపై సుధీర్ రెడ్డి స్పందిస్తూ.. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే జీవనోపాధి పొందుతున్న కార్మికులకు కూడా ఇబ్బంది కలగకుండా సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. రేడియో స్టేషన్ సమీపంలోని ఫుట్‌పాత్ ప్రాంతంలో కార్మికుల కోసం మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం, విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి కార్మికులు కూడా అంగీకారం తెలిపారు.అదేవిధంగా స్థానిక ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి.. లేబర్ అడ్డా వద్ద కార్మికులకు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. లేబర్ అడ్డాను ప్రక్క ప్రాంతానికి తరలించి, కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించే ందుకు చర్యలు తీసుకోవడంపై చుట్టుపక్కల కాలనీ



వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, గుత్త లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్, పలువురు కాలనీ అధ్యక్షులు, కార్యద ర్శులు, కార్మికులు పాల్గొన్నారు.


బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,49,180 10gms
22 kt ₹ 1,36,750 10gms
SILVER ₹ 2,28,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

రూ.26 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం

-ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు పెద్దపీట

- మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్.

ఎల్బీనగర్, సెప్టెంబర్ 04, తెహెల్కా న్యూస్ మురళీమోహన్ గౌడ్.

నాగోల్ డివిజన్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. స్థానిక ప్రజల ఎన్నో రోజుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.26 లక్షల వ్యయంతో నూత నంగా నిర్మించిన సీసీ రోడ్డును మల్కాజ్‌గిరి పార్ల మెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, చింతల అరుణ సురేందర్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, నాగోల్ డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారుల అభివృద్ధితో ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు అందడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజల అవస రాలను గుర్తించి నిధులు సమకూర్చి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న ఈటెల రాజేందర్ కి, అలాగే స్థానిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న చింతల అరుణ సురేందర్ యాదవ్ కి స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యే తమ సమస్యగా



భావించి, అభివృద్ధి పనులను రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్తామని నాయకులు స్పష్టం చేశారు. నాగోల్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి భవిష్యత్తులోనూ నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంక్రీట్ ఆవాస రెసిడెన్స్ సభ్యులు అనిల్, కిషోర్, రాధాకృష్ణ, మధు, రాకేష్, లక్ష్మి సుజాత, బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి , కేశిరెడ్డి పద్మారెడ్డి, సిద్దల ఐలయ్య, పంగా శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

200వ,ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహణ

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న -- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్బీనగర్, సెప్టెంబర్ 04, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హయత్‌నగర్:భారతరత్న, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 200వ,ఆదివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మం డలం అన్మగల్ బస్తీ ముందు పాత జాతీయ రహదారి పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి 4-10-2026న ఘనంగా జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు, జై భీమ్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్‌నగర్ సెక్టార్ ఏఎస్ఐ కృష్ణయ్య, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ హాజరై మాట్లాడుతూ, 200 ఆదివారాలుగా నిరంతరం అంబేద్కర్ ని స్మరించుకుంటూ జ్ఞానమాల కార్య క్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ఇది గొప్ప కార్యక్రమమని అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, నిరంతరం జ్ఞానాన్ని పెంపొంది ంచుకునేలా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట ్లాడుతూ, రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలోని నలు మూలల ఉన్న మండల కేంద్రాల్లో డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ విగ్రహాలకు జ్ఞానమాల కార్యక్ ్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బంజారా సేన నాయకులు నందకుమార్ నాయక్, విగ్రహ దాత బోడ నర సింహ,అన్మగల్ బస్తీ అధ్యక్షులు జెనిగె కుమార్, ప్రజా గాయకులు జెనిగె విష్ణు,బోడ యాదయ్య, ఉపాధ్య క్షులు బోడ రవి,గంగని కిషన్,గంగని రాము, వస్పరి జంగయ్య,బోడ శమ్,గంగని ప్రవీణ్, జెనిగె గిరి, మొగులయ్య, చాగంటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సేవ జ్యోతి బైక్ ర్యాలీ విజయ వంతం చేయాలి- ఉట్కూరి అశోక్ గౌడ్

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-10-2026

భారతీయజనతా యువమోర్చా ఆధ్వర్యంలో నేడు స్థానిక బిజెపి కార్యాలయంలో సేవా సంకల్ప అబి యాన్ లో భాగంగా అక్టోబర్ 7 న నిర్వహించే సేవ జ్యోతి బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల.కుమార స్వామి అధ్య క్షతన సన్నాహక సమావేశంనిర్వ హించడం జరిగింది.ఈ సమావేశ నికి ముఖ్య అతిథిగా యాదాద్రి జిల్లా రథసారథి ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. మోడీ 25 సంవత్సరాల సేవ మరియు స మర్పణ అభివృద్ధి చెందిన భార తదేశం అవుతున్నందున యువ త అధిక సంఖ్యలో పాల్గొని అక్టో బర్ 7న జరిగే సేవా జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయా



లని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాసం కల్పబియాన్ జిల్లా కన్వీనర్ కోప్పుల యాదిరెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు బుంగమట్ల మహేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శిలు బట్టు క్రాంతి, ప్రవీణ్ రెడ్డి, జిల్లా కా ర్యదర్శి రత్నపురం ప్రవీణ్, చిలు కూరి శాంతిరెడ్డి, బీజేవైఎం అధ్య క్షుడు మామిడోజ్ పవన్,లీగల్ సెల్ కన్వినర్ నరాలమ హేష్, బిజెపి ప్రధాన కార్యదర్శిలు చెందా మహేందర్ గుప్తా, కదూరి అచ్చయ్య,జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ జిల్లా కార్యా లయ కార్యదర్శి మంగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీ టి ప్రాజెక్టుల సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-10-2026

రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు సెక్రటే రియట్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాసాగునీటి ప్రాజెక్టు ల సమీక్ష సమావేశంలో భువన గిరి నియోజ కవర్గ శాసన సభ్యు లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గా నికి సంబంధించిన బునాదిగాని కాలువ పనులను వేగవంతం చేయడం,ప్యాకేజీ-16లో భాగం గా చేపడుతున్న బస్వాపూర్ హై లెవల్ కెనాల్ పనులు తదితర అంశాలను ఎమ్మెల్యే



మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం తో పాటు భూసేకరణ సమస్య లను పరిష్కరించి రైతులకు త్వ రితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలో ప్రాజెక్టుల భూసేకరణ, పెండింగ్ పనులు,ఇతర కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్ల గొండ జిల్లా ఎంపీలు,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు,సం బంధిత శాఖల ఉన్నత అధికారు లు పాల్గొన్నారు.

సేవా సంకల్ప అభియాన్ పర్యా వరణ పరిరక్షణకు బీజేపీ కిసాన్ మోర్చా ముందడుగు



తెహెల్కా న్యూస్ భువనగిరి04-10-2026

సేవా సంకల్ప అభియాన్ కార్యక్ర మంలో భాగంగా యాదాద్రి భువ నగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం PHC ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ము ఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,హరిత వాతావరణా న్ని అందించాలంటే ప్రతిఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లాఅధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవం తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకు లు, కిసాన్ మోర్చా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరి రక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఒక్క మొక్క నాటుదాం.ప్రకృతి ని కాపాడుదాం.హరిత భవిష్య త్తుకు మనమంతాతోడ్పడుదాం.

జనగామలో 245 గ్రాముల గంజాయి స్వాధీనం ఐదుగురి అరెస్ట్

-జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి



(జనగామ, అక్టోబర్ 4 తెహెల్క న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ పట్టణ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి తరలిస్తున్న ఐదుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.శనివారం సాయంత్రం సూర్యాపేట రోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా, రెండు బైక్‌లపై వస్తున్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు, దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది. నిందితుల నుంచి 245 గ్రాముల గంజాయి, రెండు బైక్‌లు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎస్ఐ భరత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పులిగిల్ల బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి4-10-2026

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి పులిగిల్ల బాలయ్య తండ్రి పు లిగిల్ల యాదగిరి ఇటీవల మృతి చెందడంతో భువనగిరి ఎంపీ, టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసి టీ చైర్మెన్ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి బాలయ్య కుటుంబసభ్యుల ను పరామర్శించారు. యాదగిరి మృతికి సంతాపం వ్యక్తం చేసి,కు టుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు.ఈ విషాదసమ యంలో వారికి అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వ ర్లు,పీసీసీ డెలిగేట్ మెంబర్ తంగ ళ్లపల్లి రవికుమార్,మాజీ కౌన్సిల ర్ పడిగల ప్రదీప్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అతహర్,సర్పంచ్ రాంపల్లి కృష్ణ,ఉప సర్పంచ్‌అందే మల్లేష్,గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు స్వామి,గంగసానిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని నాగేష్,సీనియర్ నాయకులు కొండ అబ్బయ్య,రాగులరవీందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు, వి విధ కుల సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

భారత్‌లో కొత్త గేమింగ్ అనుభవం జెల్ బ్లాస్టర్ నెక్సస్ ఆప్స్ ను జెల్ బ్లాస్టర్ నెక్సస్ ప్రారంభించింది



అక్టోబర్ 4 హైదరాబాద్, గచ్చిబౌలి తెహెల్కా న్యూస్ :

నీటితో తయారైన, మట్టిలో కలిసిపోయే జెల్ గోళీలు పేలే జెల్ బ్లాస్టర్లతో టీమ్ గేమ్స్, మిషన్లు, పోటీల ద్వారా స్క్రీన్ గేమింగ్‌ను బయటి ప్రపం చంలోకి తీసుకొచ్చింది.ఆటగాళ్లు కదులుతూ, జట్టుగా పనిచేస్తూ, ప్రణాళి కలతో మిషన్లు పూర్తి చేస్తారు. కొత్తవారికి, గేమింగ్ ప్రియులకు అనువుగా గేమ్స్ రూపొందించారు. గేమింగ్ ఎరీనాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రైవేట్ స్థలాల్లో ఏర్పాటు చేయవచ్చు.గేమింగ్, ఈ-స్పోర్ట్స్ గ్రూపులు, కంపెనీ ఉద్యోగులు, కళాశాల విద్యార్థులు, కుటుంబాలు, సాహస ప్రియులకు అందుబాటులో ఉంటుంది.“ఈ అనుభవాన్ని విదేశాల్లో ఆదరణ ఉంది. దీన్ని భారత్‌కు కొత్తగా తీసుకువచ్చాం. గేమ్‌ను ఒకే చోటికి పరిమితం చేయకుండా వివిధ వేదికలకు తీసుకెళ్లాలన్నదే మా లక్ష్యం” అని వ్యవస్థా పకుడు నవదీప్ పల్లపోలు అన్నారు.కార్పొరేట్, కళాశాల ఈవెంట్లు, పుట్టిన రోజు, ఫామ్‌హౌస్ వేడుకలకు మొబైల్ సెటప్ ద్వారా అందిస్తామని సహ వ్యవస్థాపకుడు పవన్ గోపరాజు తెలిపారు. ఇది లేజర్ ట్యాగ్, పెయింట్ బాల్ కలయిక అని, అతిథులకు వినోదభరిత, గుర్తుండిపోయే అనుభవం ఇస్తుందని అన్నారు.ఇది కేవలం గేమ్ మాత్రమే కాదు, స్నేహితులు, కుటుంబంతో కలిసి ఆడే క్రియాశీల వినోదం. డిజిటల్ గేమింగ్ కు, వాస్తవ ప్రపంచ కార్యకలాపాలకు మధ్య వారధిగా నిలుస్తుంది. బ్రాండ్ నినాదం – “గేమింగ్ జస్ట్ గాట్ రియల్”.

మృతురాలి కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

-మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెహెల్కా న్యూస్

కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన పల్లేటి జంగమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందారు. నాగిళ్ల మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య గారి ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి గారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య వార్డ్ మెంబర్ లక్ష్మీ శ్రీశైలం పల్లేటి చంద్రయ్య చాట్ల యాదగిరి చాట్ల రాములు చాట్ల జంగయ్య పల్లె రమేష్ పులికంటి ముత్యాలు మాజీ వార్డ్ మెంబర్ పులికంటి మహేష్ చాట్ల దశరథ చాట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలహక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తెహెల్కా న్యూస్ భువనగిరి4-10-2026

సామాజిక న్యాయం బీసీల రా జ్యాంగ హక్కు అని,దేశవ్యాప్తం గా నిర్వహించే జనగణనలో ఓబీసీ కులాల గణనను కూడా చేపట్టి బీసీలకు జనాభా ప్రాతి పదికన న్యాయం చేయాలని డి మాండ్ చేస్తూ శంషాబాద్ గొల్ల పల్లి ఎక్స్ రోడ్డు వద్ద టీపీసీసీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిం చారు.టీపీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్,ఎమ్మె ల్యే శంకర య్య అధ్యక్షతన జరిగిన ఈ సభకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొ న్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో బీసీ నాయ కులు,కార్యకర్తలు,ప్రజలు సభకు తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్,ఆలేరుఎమ్మెల్యేబీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. దేశ జనాభాలో బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగాలు, రాజక ీయాలు, ఆర్థిక రంగాల్లోవారికి రావాల్సిన స్థాయి లో అవకాశాలు దక్కడం లేద న్నారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను శాస్త్రీ యంగా అంచనా వేయాలంటే కులగణన ఎంతో అవసరమని పేర్కొన్నారు. బీసీల జనాభాఎంత ఉందో లెక్క లు తేలితేనే వారికి దక్కాల్సిన హక్కులు, అవకాశాలు, నిధులు, ప్రాతినిధ్యం ఎంత ఉండాలో స్పష్టమవు తుందని అన్నారు. కులగణన ద్వారా బీసీల వాస్తవ పరిస్థితులను గుర్తించి,వారి అభి వృద్ధికి అవసరమైన విధానాల నురూపొందించేందుకు ప్రభుత్వాలకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో సా మాజిక న్యాయం కోసం పోరాడు తోందని,బీసీలకు రాజ్యాంగబద్ధ మైన హక్కులు, సమాన అవకా శాలు కల్పించాలనే లక్ష్యంతో ముం దుకు సాగుతోందని బీర్ల అయిలయ్య అన్నారు. తెలంగాణలో బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభు త్వం అనేక కీలక నిర్ణయాలు తీ సుకుంటోందని తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు ,ఉపాధి,రాజకీయ ప్రాతినిధ్యం పెరగ డంతో పాటు ఆర్థికంగా బలోపే తం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.బీసీ యువ తకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి,విద్యా అవకాశాలు పెం చేందుకు మరిన్ని చర్యలు తీసు కోవాల్సినఅవసరం ఉంద న్నారు. బీసీల సమస్యలను కేవలం ఎన్ని కల సమ యంలో మాట్లాడే అం శంగా కాకుండా,వారి భవిష్యత్తుతో ముడిపడిన సామాజిక న్యాయ అంశంగా చూడాలని ఆయన అన్నారు. జనాభా ప్రాతిపదిక న హక్కులు,అవకాశాలు,నిధులు,ప్రాతినిధ్యం కల్పించా



లన్నదే బీసీల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. తెలంగాణలో బీసీల హక్కుల కోసం టీపీసీసీ ఓబీసీ సెల్ చేస్తు న్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని,బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగి తమ హక్కులను సాధిం చుకోవాలని బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం జరిగే ప్రతి ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొన సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీనాయకు లు,టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర, జిల్లా నాయకులు,ప్రజాప్రతినిధు లు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో బీసీ సామాజికవర్గ ప్రజలు పాల్గొన్నా రు.

చిరు వ్యాపారులను రోడ్డున పడేయడం సరికాదు

-దసరా పండుగ ముందు దుకాణాలు కూల్చివేయడం దారుణం -- రవి పటేల్..

-ఒక్కో చిరు వ్యాపారికి రూ.50 వేల తక్షణ సహాయం అందించాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

అక్టోబర్ తెహెల్కా న్యూస్ 4

జయ శంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీ--జంగేడు రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న పూల బండ్లు, పండ్ల బండ్లు, మంగలి షాపులు, టీ దుకాణాలు, కిల్లీ కోట్లు, ఇతర చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తీవ్రంగా ఖండించారు. దసరా పండుగకు ముందు చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించి, వారి జీవనోపాధిని దెబ్బతీసి కుటుంబాలను రోడ్డున పడేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని రవి పటేల్ అన్నారు. తమ జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ చిరు వ్యాపారులు చేపట్టిన నిరవధిక సమ్మెకు రవి పటేల్



సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ అవసరమే అయినప్పటికీ, ఎన్నో సంవత్సరాలుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చిన్న వ్యాపారాలే జీవనాధారంగా ఉన్నాయని, అలాంటి వారిని ఒక్కసారిగా రోడ్డున పడేయడం మానవత్వం కాదని అన్నారు.

చిరు వ్యాపారులకు తక్షణ పరిహారం ఇవ్వాలి

కూల్చివేతల వల్ల నష్టపోయిన ప్రతి చిరు వ్యాపారికి రూ.50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. అలాగే రోడ్డు విస్తరణకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను రూపొందించి, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించి, తిరిగి అదే ప్రాంతంలో పక్కా షాపులు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు భవిష్యత్తులో చేపట్టే ప్రతి న్యాయబద్ధమైన కార్యాచరణకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని రవి పటేల్ హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే చిరు వ్యాపారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో ‘తెలుగు ఫోరం’ నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి, అక్టోబర్ 4 తెహెల్కా న్యూస్ ,

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలుగు భాషాభివృద్ధి, సాహిత్య పరిరక్షణ మరియు సాంస్కృతిక వికాసం కోసం కృషి చేస్తున్న ‘తెలుగు ఫోరం’ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫోరం ప్రతినిధులు వెల్లడించారు. జిల్లాలో తెలుగు భాషా సేవలను మరింత విస్తృతం చేసే ఉద్దేశంతో అనుభవజ్ఞులు, సాహిత్యాభిమానులతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన కార్యవర్గ వివరాలు:

గౌరవ అధ్యక్షులుగా: అంబీర్ మనోహర్ రావు

అధ్యక్షులుగా: కడారి రవి కుమార్

ప్రధాన కార్యదర్శిగా: కొట్టంటి రాజు

కోశాధికారిగా: కుడిక్యాల రమేష్ అలాగే ఉపాధ్యక్షు లుగా ఎ. భూమన్న, యం. సంగమేశ్వర్, యం. విద్యాసాగర్, జి. శ్రీధర్ రెడ్డి, జోషి శ్రీధర్; ముఖ్య ఉపాధ్యక్షులుగా ఎ. విజయశ్రీ, డా. బి. జ్యోతి, డి. నాగలత, యం. రాధిక ఎన్నికయ్యారు. అకాడమిక్ కార్యదర్శిగా జె. వెంకటేశ్వర్, సాంస్కృతిక కార్యద ర్శిగా ఎ. కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు పలువురిని ముఖ్య సలహాదారులుగా మరియు కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ముఖ్య



సలహాదారులు: ఎ. నరేందర్ రెడ్డి, కె. కృష్ణమోహన్, డి. కరుణాకర్ రావు, జె. శ్రీరాం, ఎ. రాజయ్య, జె. నర్సింహులు, ఎ. కృష్ణమోహన్, జి. రమేష్, ఎ. బాబు. కార్యవర్గ సభ్యులు: జె. శివశంకర్, టి. రూప సింగ్, డి. శ్రీనివాస్, ఎ. సూర్య, ఈ. నర్సిరెడ్డి, జె. సురేష్, కె. భానుచందర్, ఎ. రాజయ్య, శంకర్ రాథోడ్, బాలరాజ్ గౌడ్, జె. లక్ష్మణ్, ఎ. ప్రవీణ్, జె. నిరంజన్. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో తెలుగు భాషా వైభవాన్ని చాటేలా భవిష్యత్తులో పలు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు సాహిత్యా ప్రియులు అభినందనలు తెలిపారు.

చేర్కూర్ గ్యార్మి ఉత్సవాల్లో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెహెల్కా న్యూస్ :

వెల్దండ మండలం:-చేర్కూర్ గ్రామంలో ఎండీ అలీ లుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని, ప్రజలంద రూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్య ం గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల దీ=నా పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివా



సులు,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ రామ చంద్రయ్య,మాజీ ఎంపీటీసీలు భీమయ్య గౌడ్,జ్యోతి నిరంజన్,చందు నాయక్,మాజీ దీ=నా పార్టీ అధ్యక్షు లు జోగాయ్య,మాజీ సర్పంచ్లు అంజి నాయక్, శంకర్ నాయక్,డీలర్ మైసయ్య, ఉపసర్పంచ్ కొండల్, మాజీ ఉప సర్పంచ్లు నరసింహ ముదిరాజ్, నర్సింహా, వార్డు సభ్యులు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్, కేశమోని జంగయ్య, ఆనంద్,పోలె అశోక్, గొర్రె జంగయ్య, సత్యం, మీసాల రాజు, రామరాజు, అల్లే సందీప్, గాండ్ల జంగయ్య,గుదే వెంకటయ్య, జంగిలి యాదగిరి, మత పెద్దలుఎస సైలాబ్, ఎస బాబా, ఎస గౌస్, ఎస సఖిల్, రాజ సెల్ అధ్యక్షులు నాగయ్య, సతీష్, సుభాష్, కృష్ణ, గణేష్, శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

భారత స్టాక్ మార్కెట్‌కు షాక్.. సెప్టెంబర్‌లో రూ.35,860 కోట్లు వెనక్కి తీసుకున్న ఎఫ్‌పీఐలు..



ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్ భారీ నష్టాలను చవిచూస్తోంది. దానికి ప్రధాన కారణం విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు విపరీతంగా పెరగడమే. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (FPI) సెప్టెంబర్‌లో భారత ఈక్విటీల నుంచి నికరంగా రూ. 35,860 కోట్లను ఉపసంహరించుకున్నారు. జూలై, ఆగస్టు నెలల్లో భారీగా పెట్టుబడులు పెట్టిన విదేశీ మదుపర్లు ఒక్కసారిగా యూటర్న్ తీసుకోవడం మార్కెట్‌పై ఒత్తిడిని పెంచింది విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీల్లో జూలైలో సుమారు రూ. 20,200 కోట్లు, ఆగస్టులో రూ. 29,631 కోట్లు పెట్టుబడి పెట్టారు. అయితే సెప్టెంబర్‌లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఏకంగా రూ.35 వేల కోట్లకు పైగా ఉపసంహరించుకున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు, అధిక చమురు ధరలు, అమెరికా బాండ్ రాబడులు పెరగడం, రూపాయి బలహీనపడటం వంటి అంశాలు భారత మార్కెట్ నుంచి విదేశీ నిధుల ఉపసంహరణకు కారణమయ్యాయి . అమెరికా బాండ్లపై రాబడులు పెరిగినప్పుడు విదేశీ ఇన్వెస్టర్లకు డాలర్ ఆధారిత ఆస్తులు మరింత ఆకర్షణీయంగా మారతాయి. దీంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి నిధులు బయటకు వెళ్లే అవకాశం పెరుగుతుంది. అలాగే చమురు ధరలు భారత మార్కెట్‌కు మరో పెద్ద సమస్యగా మారాయి. భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకునే దేశం. అధిక చమురు ధరలు దిగుమతి బిల్లును పెంచుతాయి. అదే సమయంలో ద్రవ్యోల్బణం, కరెంట్ అకౌంట్‌పై ఒత్తిడి పెరిగే అవకాశాలు ఉంటాయి .

క్రెడిట్ కార్డు చోరీతో నష్టం జరిగితే ఎలా?



క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. కొందరికైతే ఒకటికి మించి కార్డులు ఉంటాయి. చేతిలో డబ్బు లేకున్నా సరే.. పర్సులో క్రెడిట్ కార్డు ఉంటే చాలు.. అందులో ఉన్న పరిమితి మేరకు నచ్చిన వాటిని కొనవచ్చు. తర్వాత నిర్దేశిత గడువు తేదీలోగా ఆ బిల్లును చెల్లిస్తే సరిపోతుంది. మన వాడకం, చెల్లింపులను బట్టి క్రెడిట్ పరిమితి క్రమంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇది బాగానే ఉంది.. మరి ఒకవేళ క్రెడిట్ కార్డు చోరీకి గురైతే? ఆ కార్డుతో ఎవరో మోసపూరితంగా కొనుగోళ్లు జరిపితే? అప్పుడు పరిస్థితి ఏంటి? ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? కార్డును పోగొట్టుకున్న వ్యక్తే చెల్లించాలా? బ్యాంకు నష్టాన్ని తిరిగి చేస్తుందా? అనే ప్రశ్నలు తలెత్తుతాయి. వీటికి సమాధానం మాత్రం ఒకేలా ఉండదు. నష్టాన్ని భరించే విషయంలో ఒక పద్ధతి ఉంటుంది.క్రెడిట్ కార్డుతో మోసపూరిత లావాదేవీలు జరిగిన సందర్భంలో కార్డుదారుడే తప్పనిసరిగా బాధ్యుడు కాకపోవచ్చు. ఆ మోసం ఎలా జరిగింది, మోసపూరిత లావాదేవీ జరిగిన తర్వాత ఎన్ని రోజులకు బ్యాంకుకు సమాచారమిచ్చారనే అంశాలపై బాధ్యత ఆధారపడిఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక వ్యక్తి రద్దీగా ఉండే ఒక ప్రదేశంలో క్రెడిట్ కార్డును పోగొట్టుకున్నాడనుకుందాం. అది పోయిందని గుర్తించేలోగా ఎవరో దాన్ని ఉపయోగించి కొనుగోళ్లు జరిపారు. తర్వాత కార్డుదారుడు ఆ లావాదేవీలను గుర్తించి కార్డును జారీ చేసిన బ్యాంకుకువెంటనే సమాచారం ఇచ్చాడు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది ఆ అనధికారిక లావాదేవీలు ఎలా జరిగాయనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కార్డు పోయింది లేదా దొంగతనానికి గురైందని బ్యాంకుకు రిపోర్ట్ చేశాక కార్డును బ్లాక్ చేసిన తర్వాత జరిగే అనధికారిక లావాదేవీలకు సాధారణంగా బ్యాంకు బాధ్యత వహించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. కానీ కార్డు పోయిందని రిపోర్ట్ చేయడానికి ముందు జరిగిన లావాదేవీలకు సంబంధించి ఎవరు బాధ్యత వహించాలనేది భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మార్గదర్శకాలు, కార్డు జారీ చేసే సంస్థ అమలు చేసే వినియోగదారుల రక్షణ విధానం ప్రకారం నిర్ధారిస్తారు.

-ఆర్‌బీఐ నిబంధనలు ఏం చెబుతున్నాయి?

అనధికారిక ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలు జరిగిన సందర్భంలో కస్టమర్‌పై ఉండే బాధ్యతను పరిమితం చేసే లక్ష్యంతో ఆర్‌బీఐ నిబంధనలను రూపొందించింది. బ్యాంకు వైపు నుంచి నిర్లక్ష్యం లేదా లోపం వల్ల లావాదేవీ జరిగినట్టయితే కస్టమర్‌కు ఏ బాధ్యత ఉండకపోవచ్చు. బ్యాంకు లేదా కస్టమర్ తప్పిదం లేకుండా థర్డ్ పార్టీ ఉల్లంఘన జరిగిన సందర్భంలో అనధికారిక లావాదేవీ గురించి సమాచారం అందిన మూడు పని దినాల్లో ఖాతాదారు బ్యాంకుకు తెలియ జేయాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధన అనేది ప్రతి సందర్భంలోనూ ఆటోమెటిక్ రిఫండ్‌కు హామీ ఉంటుందని భావించలేము.

ఆన్‌లైన్ సేల్స్‌లో 60% ఆఫర్.. అసలు నిజమా? డార్క్ ప్యాటర్న్ మోసమా?



పండగ సీజన్ వచ్చిందంటే చాలు, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్రా వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు భారీ ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తుంటాయి. 60శాతం, 70శాతం డిస్కౌంట్ అంటూ ఊరించే ప్రకటనలు చూసి చాలామంది షాపింగ్‌కు సిద్ధమవుతారు. అయితే, ఈ ఆఫర్ల వెనుక 'డార్క్ ప్యాటర్న్స్' అని పిలిచే ఒకరకమైన మోసపూరిత డిజైన్ పద్ధతులు ఉన్నాయని, ఇవి మన కొనుగోలు నిర్ణయాలను ప్రభావితం చేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకోకపోతే భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది.

-ఏమిటీ డార్క్ ప్యాటర్న్స్?

డార్క్ ప్యాటర్న్స్ అంటే వినియోగదారులను మానసికంగా ప్రభావితం చేసి, వారు అనుకోని వస్తువులను కొనేలా లేదా ఎక్కువ డబ్బు ఖర్చు చేసేలా ప్రేరేపించే డిజైన్ టెక్నిక్స్. ఉదాహరణకు, 'కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి' లేదా 'ఆఫర్ మరికొద్ది సేపట్లో ముగుస్తుంది' అంటూ కౌంట్‌డౌన్ టైమర్లు పెట్టి మనలో ఆతృతను పెంచుతారు. దీనివల్ల ఆలోచించకుండా వెంటనే కొనేస్తాం. అలాగే, ఒక వస్తువు అసలు ధరను కృత్రిమంగా పెంచి, దానిపై అధిక డిస్కౌంట్ ఇస్తున్నట్లు చూపడం కూడా ఇందులో భాగమే. చాలా సందర్భాల్లో, మనం వస్తువులను కార్ట్‌లో యాడ్ చేశాక, మనకు తెలియకుండానే అదనపు యాడ్-ఆన్‌లు లేదా వారంటీలు చేరిపోతాయి. చివరికి చెక్-అవుట్ దశలో డెలివరీ లేదా ప్యాకేజింగ్ పేరుతో అదనపు ఛార్జీలు ప్రత్యక్షమవుతాయి. ఇవన్నీ డార్క్ ప్యాటర్న్స్‌లో భాగమే.

నేను సాధించలేకపోయాను.. రోహిత్ అయినా దాన్ని అందుకోవాలి: గవాస్కర్



వెస్టిండీస్ తో చివరి వన్డేలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుత ఫామ్‌తో 92 పరుగులు చేసినప్పటికీ, భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాత్రం అసంతృప్తి వ్యక్తం చేశాడు. సెంచరీకి కేవలం 8 పరుగుల దూరంలో రోహిత్ ఔట్ కావడం తనను నిరాశపరిచిందని అన్నాడు. రోహిత్ శర్మ తన కెరీర్‌ను ఓ ప్రత్యేకమైన మైలురాయితో ముగించాలని తాను కోరుకుంటున్నట్లు గవాస్కర్ ఒక ఆసక్తికర లక్ష్యాన్ని నిర్దేశించాడు.జియోస్టార్‌లో ప్రసారమైన 'హయర్ క్రికెట్ లైవ్' కార్యక్రమంలో గవాస్కర్ మాట్లాడుతూ.. "2027 వన్డే ప్రపంచకప్ తర్వాత సుమారు 40 ఏళ్ల వయసులో రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. నా వ్యక్తిగత కోరిక ఏంటంటే.. అతను రిటైర్ అయ్యే నాటికి అతని వయసు కన్నా ఎక్కువ వన్డే సెంచరీలు చేయాలి. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 35 సెంచరీలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో శతకం పూర్తి చేసి ఉంటే, ఆ సంఖ్య 36కు చేరేది. తద్వారా 40 సెంచరీల మార్క్‌కు మరింత దగ్గరయ్యేవాడు" అని అభిప్రాయపడ్డాడు.ఈ సందర్భంగా తన కెరీర్‌లోని చివరి దశను గవాస్కర్ గుర్తుచేసుకున్నాడు. "నాకు 38 ఏళ్ల వయసులో, టెస్టుల్లో 38 సెంచరీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. కానీ దురదృష్టవశాత్తు మూడుసార్లు 90ల్లో ఔటయ్యాను. అందుకే రోహిత్ సెంచరీ మిస్ కావడం చూసి నిరాశ చెందాను. నేను సాధించలేకపోయాను.. రోహిత్ అయినా ఆ ఘనత అందుకోవాలి" అని అభిలషించాడు.అదే సమయంలో 2023 ప్రపంచకప్ తర్వాత రోహిత్ బ్యాటింగ్ శైలిలో మార్పు వచ్చిందని గవాస్కర్ విశ్లేషించాడు. "ప్రపంచకప్‌లో మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడేవాడు. ఇప్పుడు తన వికెట్‌కు ఎక్కువ విలువ ఇస్తున్నాడు. ఇది మంచి పరిణామమే. అయినా, రోహిత్‌ను నేను 30-40 పరుగులు చేసే ఆటగాడిగా కాకుండా, 'సెంచరీల వీరుడు'గానే చూస్తాను" అని స్పష్టం చేశాడు.

స్పోర్ట్స్

ఆసియా క్రీడల్లో భారత్ చరిత్రాత్మక ప్రదర్శన.. ఈసారి సాధించిన విజయాలు సమ్‌థింగ్ స్పెషల్!



జపాన్‌లోని ఐచీ-నగోయా వేదికగా జరిగిన 2026 ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు చరిత్రాత్మక ప్రదర్శనతో అదరగొట్టారు. మొత్తం 85 పతకాలు సాధించి, పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచారు. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి. గత ప్రదర్శనను పునరావృతం చేస్తూ నాలుగో ర్యాంకును నిలబెట్టుకున్నప్పటికీ, ఈసారి విజయాలు మాత్రం అనేక క్రీడాంశాల్లో సరికొత్త చరిత్రను లిఖించాయి. 2023 హాంగ్‌జౌ క్రీడల తర్వాత భారత్‌కు ఇదే రెండో అత్యుత్తమ పతకాల ప్రదర్శన కావడం విశేషం.

-మహిళల హాకీకి 44 ఏళ్ల తర్వాత స్వర్ణం

ఈ క్రీడల్లో భారత హాకీ జట్ల ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఏకంగా 44 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత మహిళల హాకీ జట్టు స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. మరోవైపు, పురుషుల జట్టు తమ టైటిల్‌ను విజయవంతంగా నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుష, మహిళల హాకీ జట్లు రెండూ స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఇదే స్ఫూర్తితో క్రికెట్‌లోనూ భారత జట్లు సత్తా చాటాయి. పురుషుల, మహిళల విభాగాల్లో రెండు జట్లూ స్వర్ణ పతకాలను కైవసం చేసుకుని క్లీన్‌స్వీప్ చేశాయి.ఆర్చరీ, గోల్ఫ్‌లో కొత్త చరిత్ర వ్యక్తిగత విభాగాల్లోనూ భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. 17 ఏళ్ల యువ ఆర్చర్ కుంకుమ్ మోహోద్ వ్యక్తిగత రికర్వ్ విభాగంలో స్వర్ణం గెలిచిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. మహిళల రికర్వ్ జట్టు కూడా స్వర్ణం గెలిచి, ఈ విభాగంలో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న దక్షిణ కొరియాకు గట్టి షాక్ ఇచ్చింది.

ఈ స్వర్ణం తేలిగ్గా రాలేదు.. వారి అనుభవమే మా విజయానికి కారణమైంది: సంజూ శాంసన్



ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో భారత జట్టు స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఉత్కంఠభరిత ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, ఈ స్వర్ణం తమకు సులభంగా దక్కలేదని, దీనికోసం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని భారత వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అన్నాడు. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన 'ఏ' టీమ్‌ను బరిలోకి దించడం వల్లే పాకిస్థాన్‌తో ఫైనల్ మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించగలిగామని స్పష్టం చేశాడు.ఈ విజయం అనంతరం సంజూ శాంసన్ మాట్లాడుతూ.. "మాది చాలా అనుభవజ్ఞులైన జట్టు. ప్రాక్టీస్, మ్యాచ్‌లు లేనప్పుడు కూడా మమ్మల్ని మేము ఎలా ప్రేరేపించుకోవాలో, శక్తిని ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. ఆసియా క్రీడలకు 'ఏ' టీమ్‌ను తీసుకురావడం నిజంగా కలిసి వచ్చింది. పాకిస్థాన్‌తో ఫైనల్‌లో అదే జరిగింది. అందరికీ ఇది ఒక సరైన మ్యాచ్‌లా అనిపించింది" అని వివరించాడు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ అద్భుత అర్ధసెంచరీలతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లకు 211 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ కూడా గట్టిగానే పోరాడింది. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై దూకుడుగా ఆడి, చివరి వరకు మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చింది. అయితే, భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో పాకిస్థాన్ 6 వికెట్లు కోల్పోయి 192 పరుగులకే పరిమితమైంది."చివరకు ఒక మంచి మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. మేం 200 పరుగులు చేశాక పాకిస్థాన్‌కు ఛేజింగ్ కష్టమవుతుందని అనుకున్నాం. కానీ, వికెట్ బాగుండటంతో వాళ్లు కూడా బాగా ఆడారు. ప్రేక్షకులకు ఒక మంచి ఫైనల్ చూసే అవకాశం దక్కింది. ఈ స్వర్ణం మాకు సులభంగా దక్కలేదు. కష్టపడి సాధించాం కాబట్టే ఎక్కువ సంతృప్తినిచ్చింది. మేమంతా చాలా సంతోషంగా ఉన్నాం" అని సంజూ పేర్కొన్నాడు. ఆసియా క్రీడల ఫైనల్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప అవకాశమని, అయితే ఆట ప్రారంభమయ్యాక పరిస్థితులకు అనుగుణంగానే ఆడామని, ఒత్తిడిని దరిచేరనీయలేదని సంజూ స్పష్టం చేశాడు.

ప్రేమలో నేటి యువత తేలికగా లేరు, ఫ్రీగా ఉన్నారు

పెళ్లికి ముందే పూర్తిస్థాయి బంధాలు: కిరణ్ రావు

ప్రముఖ ఫిల్మ్‌మేకర్ కిరణ్ రావు, గత తరంతో పోలిస్తే నేటి తరం యువత ప్రేమ సంబంధాలను చూసే తీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి యువతలో చాలా స్వేచ్ఛ, నిస్సంకోచమైన వైఖరి కనిపిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. 'లస్ట్ స్టోరీస్ 3' ప్రమోషన్‌లో భాగంగా ఆమె ఈ విషయాలను పంచుకున్నారు. 'ఐఏఎన్ఎస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో, ప్రేమ విషయంలో నేటి యువత తేలిక భావంతో ఉంటున్నారా? అని ఆమెను ప్రశ్నించగా, కిరణ్ రావు దాన్ని సరిదిద్దారు. 'తేలికభావం' అనే పదం కంటే 'స్వేచ్ఛ' అనే పదం సరైనదని తాను భావిస్తానని చెప్పారు. "నేటి యువతలో స్వేచ్ఛా భావన కనిపిస్తోంది. మా తరంతో పోలిస్తే ఇప్పుడు ప్రపంచం చాలా మారింది, తమను తాము వ్యక్తీకరించుకునే విధానాలు కూడా విభిన్నంగా ఉన్నాయి" అని ఆమె అన్నారు.తమ కాలం నాటి పరిస్థితులను వివరిస్తూ.. "మా తరంలో ఒక నిర్దిష్టమైన బంధంలోనే ఉండాలనే అంచనాలు ఉండేవి. ముఖ్యంగా పెద్దలు కుదిర్చిన వివాహం తర్వాతే శారీరక, మానసిక బంధాలు ఏర్పడేవి. కానీ ఇప్పుడు అలా కాదు" అని ఆమె తెలిపారు. ప్రస్తు తం యువత పెళ్లితో సంబం ధం లేకుండానే గాఢమైన, మానసి కంగా, శారీరకంగా సంతృప్తి నిచ్చే బంధాలను ఏర్పరుచు కుంటున్నారని కిరణ్ రావు అన్నారు. నేటి ప్రపంచం ఇలాగే ఉందని, ఈ కొత్త తరం యువతలోని స్వేచ్ఛను, తాజాదనాన్ని తన కథలో చూపించాలనుకున్నానని ఆమె పేర్కొన్నారు.



'మీరు చేసింది ప్రచారమే.. న్యాయం కాదు'

జాన్వీ డీప్‌ఫేక్ వీడియోపై సెలబ్రెటీలకు ఆర్జీవీ చురకలు!



సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో స్పందించారు. 'దేవర' సినిమాలోని 'చుట్టమల్లే' పాటకు సంబంధించి నటి జాన్వీ కపూర్ డీప్‌ఫేక్ వీడియోపై ఆయన చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఈ వివాదంపై స్పందించిన సినీ ప్రముఖులు, దానికి అనవసర ప్రచారం కల్పించారని వర్మ తీవ్రంగా విమర్శించారు.ఈ అభ్యంతరకర వీడియోపై పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని ఆర్జీవీ తప్పుపట్టారు. వారి వరుస ట్వీట్ల వల్ల ఆ వీడియో గురించి తెలియని వారికి కూడా తెలిసిందని, ఫలితంగా కోట్లాది మంది దాని కోసం వెతికి చూసేలా చేశారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది బాధితురాలికి సహాయ పడటం కాదని, మరింత నష్టం కలిగించడమేనని అన్నారు."నిజంగా చేయాల్సింది వేరు. సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో ఆ నీచమైన పని చేసిన వ్యక్తిని పట్టుకోవాలి. వాడిని పట్టుకున్న తర్వాత ఆ విషయాన్ని ప్రచారం చేస్తే ఒక అర్థం ఉంటుంది. కానీ అలా చేయకుండా, బాధితురాలి పేరును హైలైట్ చేస్తూ పోస్టులు పెట్టారు" అని వర్మ విమర్శించారు. బాధితురాలి గుర్తింపును ఇలా బహిరంగంగా ప్రచారం చేయడం కూడా చట్టపరంగా నేరమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. మొత్తం మీద సెలబ్రిటీల స్పందన న్యాయం చేయడం కంటే, ఆ అభ్యంతరకర కంటెంట్‌కు ఉచిత ప్రచారం కల్పించినట్లుగా ఉందని ఆర్జీవీ తన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేశారు.

సింగీతంకు కన్నీటి వీడ్కోలు

చెన్నైలో ముగిసిన అంత్యక్రియలు

భారతీయ సినీ యవనికపై తనదైన ముద్ర వేసిన విలక్షణ దర్శకుడు, లెజెండరీ ఫిలింమేకర్ సింగీతం శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. చెన్నైలో ఆదివారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు చెన్నైలోని నేసపాక్కం శ్మశానవాటికలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సినీ ప్రముఖుల అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. భారతీయ సినిమాకు దశాబ్దాల పాటు విశేష సేవలందించిన ఓ మహోన్నత అధ్యాయం ఆయన మరణంతో ముగిసినట్లయింది. వయోభారంతో పాటు అనారోగ్య సమస్యల తో బాధపడుతున్న సింగీతం శ్రీనివాసరావు (94), చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన భౌతికకాయాన్ని చెన్నై విరుగంబా క్కంలోని ఆయన నివాసానికి తరలించారు. ఆదివారం ఉదయం నుంచి పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. సింగీతంతో ఎన్నో చారిత్రక చిత్రాల్లో పనిచేసిన విశ్వనటుడు కమల్ హాసన్, ఆయన నివాసానికి చేరుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సింగీతం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సింగీతం మరణం పట్ల భారతీయ సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దర్శకులు ఎస్.ఎస్. రాజమౌళి, మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, మహేశ్ బాబు వంటి ఎందరో అగ్ర తారలు, సాంకేతిక నిపుణులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. భారతీయ సినిమాలో ప్రయోగాలకు, నూతన ఒరవడులకు సింగీతం శ్రీకారం చుట్టారని, ఆయన లేని లోటు పూడ్చలేనిదని కొనియాడారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com